క్లుప్తంగా

హస్తినాపురంలో డీసీ పర్యటన



కాలనీవాసులతో మాట్లాడుతున్న డీసీ

హస్తినాపురం: హస్తినాపురం డివిజన్ పరిధిలోని భూపేశ్‌గుప్తానగర్ కాలనీలోని గడ్డమీద రెండు గుళ్లు ఉన్న ప్రాంతంలో పార్కు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం గురించి కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు ఎల్‌బీనగర్ సర్కిల్ డీసీ మల్లికార్జునరావు పర్యటించారు. కాలనీవాసుల సౌకర్యార్థం పార్కును అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటామని డీసీ తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ ఏసీపీ ప్రతాప్, ఆలయ కమిటీ చైర్మన్ నగేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

ట్యాంక్‌బండ్‌పై ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలి



పెద్దవూర బ్రహ్మయ్య

నాగోలు: తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ జయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉత్సవాల కమిటీ కన్వీనర్‌గా ఎల్‌బీనగర్ చెందిన పెద్దవూర బ్రహ్మయ్యను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో భూమి, భుక్తి వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన రైతంగా పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ జయంతి ఉత్సవాలు ఈ నెల 26న ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని కోరారు. ఆమె స్ఫూర్తితో రజక యువత మహిళలు పెద్ద ఎత్తున రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.

సన్మానం

రంగారెడ్డి కోర్టులు: జిల్లా పోక్సో కోర్టు ప్రత్యేక పీపీగా ఇటీవల నియమితులైన బొడ్డు భిక్షపతి గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించాడు. న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి బాశెట్టి కార్తిక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బుధవారం ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శేరి ప్రతాప్ రెడ్డి, కొమ్మూరి గాల్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రశాంత్, వెంకట్, అనసూయ పాల్గొన్నారు.

చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన మహిళ రిమాండ్

నాగోలు: ఒంటరిగా ఉంటున్న వృద్ధురాలి ఇంట్లో దూరి ఆమె మెడలోని బంగారు గొలుపు లాక్కెళ్లిన మహిళలను నాగోలు పోలీసులు రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం..ఫతుల్లాగూడ సర్వేనెంబర్–58కి చెందిన స్రవంతి కూరగాయాల దుకాణం నడుపుతుంది. సమీపంలో ఉండే ధూళిపాళ ధనలక్ష్మి తరుచూ స్రవంతి వద్ద వచ్చి మాట్లాడేది. ఒంటరిగా ఉంటున్న విషయం తెలుసుకున్న స్రవంతి మంగళవారం మొఖానికి ముసుగు ధరించి ఆమె మెడలో ఉన్న తులం బంగారు గొలుసు లాక్కొని ఆమె నోటికి ప్లాస్టర్ వేసి పారిపోయింది. సీసీ కెమెరాలు పరిశీలించిన పోలీసులు బుధవారం స్రవంతిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ మక్బూల్ జానీ తెలిపారు.

మెడికల్ విద్యార్థికి చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న మహాలక్ష్మి

దిల్‌సుఖ్‌నగర్: పేద విద్యార్థులకు సావిత్రీ బాయి పూలే ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా చేయూతనిస్తోందని చైర్‌పర్సన్ గూడూరి సీతామహాలక్ష్మి అన్నారు. పాలమూరు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న చున్నసాముల పవన్ టర్మ్‌ఫీజ్ కోసం రూ. 30 వేల చెక్కును బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సీతా మహాలక్ష్మి మాట్లాడుతూ.. తమ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థికసాయం చేస్తున్నామన్నారు.



● కొత్తపేటలో కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఉప్పల శ్రీనివాస్‌గుప్తా



● దిల్‌సుఖ్‌నగర్ నోబుల్ డిగ్రీ, పీజీ కాలేజీ నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి, అధ్యాపకులు

జగజ్జనని.. శుభప్రదాయిని

దసరా నవరాత్రి ఉత్సవాలు ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో వైభవంగా కొనసాగుతున్నాయి. పలు ప్రాంతాల్లోని మండపాలు, దేవాలయాలల్లో ప్రతిష్టించిన అమ్మవారిని రోజుకో రూపంతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. ఉదయం సాయంత్రం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహిస్తున్నారు.

– ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం



మూసారంబాగ్ దుర్గాత్రిశక్తి రాజరాజేశ్వరి దేవాలయంలో అమ్మవారు



ఆర్‌కేపురంలో అన్నపూర్ణా దేవి అలంకరణలో శ్రీ ప్రత్యంగిరా దేవి



అన్నపూర్ణాదేవిగా జయాదుర్గా అమ్మవారు



శ్రీగాయత్రిదేవిగా సైదాబాద్ విజయదుర్గామాత



మలక్‌పేట హరిహరక్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు



చంచల్‌గూడ జైలు క్వాటర్స్‌లో..



నాగోలు శ్రీ మహంకాళి దేవాలయంలో చంద్రఘంట అవతారంలో అమ్మవారు



స్నేహపురికాలనీలో అమ్మవారి పూజలో పాల్గొన్న అనంతుల సురేందర్‌రెడ్డి–ఉమాదేవి దంపతులు



ఇంద్రప్రస్థకాలనీలో అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ ఈటల, కార్పొరేటర్ అరుణ సురేందర్ యాదవ్



అయ్యప్ప దేవాలయంలో పూజల్లో పాల్గొన్న మధుసూదన్‌రెడ్డి



అమ్మవారి పూజల్లో పాల్గొన్న దేప సురేఖ భాస్కర్‌రెడ్డి

వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు

ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

నాగోలు: కొత్తపేట డివిజన్ బృందావన్ కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తానని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన కాలనీలో పర్యటిస్తూ స్థానిక సమస్యలపై ఆరా తీశారు. కాలనీలో ఉన్న ఆరు అంతర్గత రోడ్లలో రెండు రోడ్లలో మాత్రమే డ్రైయిన్స్ సదుపాయం ఉందని మిగిలిన వాటిలోనూ డ్రైయిన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని స్థానికులు ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఓపెన్ జోన్ విషయంలో గతంలో సంబంధించిన మంత్రితో మాట్లాడడం జరిగింది ఎవరు ఎలాంటి ఆందోళనకు గురికావొద్దని అన్నారు. అలాగే నూతన డ్రైయిన్స్, స్తంభాల గురించి అధికారులచే మాట్లాడి పనులు ప్రారంభం అయ్యే చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల రాహుల్ గౌడ్, యాదగిరి, యాసిన్, జోగు నాగేష్, అనిల్, బాలాజీ, కరుణాకర్, శ్రీనివాస్, కాలనీవాసులు శ్రీనివాస్‌యాదవ్, రాకేశ్, సతీశ్, శేఖర్, దీపక్, రాజేష్, సాయి, అరుణ్, శివ, రసూల్, వెంకటేష్‌గుప్తా పాల్గొన్నారు.

మైనారిటీలంతా బీఆర్‌ఎస్ వైపే

చాదర్‌ఘాట్: మైనారీలు అంతా బీఆర్‌ఎస్ వైపే ఉన్నారని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆజం అలీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయమన్నారు. దివంగత ఎమ్మెల్యే గోపీనాథ్ మైనారిటీల సంక్షేమానికి నిరంతరం పాటు పడ్డారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 300లకు పైగా మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఇప్పటి ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని అంతేకాక ఉద్యోగాల సంఖ్యను కూడా తగ్గించిందన్నారు .ఈ కార్యక్రమంలో పార్టీ కార్యాలయ ఇన్‌చార్జి లాయఖ్‌అలీ, తదితరులు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న ఆజం అలీ

ఎర్రకుంట ధోబీఘాట్‌ను అభివృద్ధి చేయాలి



ధోబీఘాట్‌ను పరిశీలస్తున బీజేపీ నాయకులు

సైదాబాద్: సైదాబాద్ ఎర్రకుంట ధోబీఘాట్‌ను శుభ్రపరిచి అభివృద్ధి చేయాలని మాజీ కార్పొరేటర్ సహదేవ్ యాదవ్ కోరారు. బుధవారం ఆయన పలువరు బీజేపీ నాయకులతో కలిసి ధోబీఘాట్‌ను పరిశీలించి మాట్లాడారు. గతంలో ఎర్రకుంట వద్ద పరిసర ప్రాంతాలకు చెందిన మహిళలు పెద్దసంఖ్యలో చేరి బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించే వారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఇక్కడ నిలబడే పరిస్థితి కూడా లేకపోవటం బాధాకరమన్నారు. పాతబస్తీలోని పలు ప్రాంతాల నుంచి సేకరిస్తున్న చెత్తా చెదారాలను జీహెచ్ఎంసీ సిబ్బంది తీసుకొచ్చి ఇక్కడ డంపింగ్ చేస్తున్నారని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ధోబీఘాట్ అభివృద్ధిపై చొరవ తీసుకోవాలని కోరారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

వనస్థలిపురం: వనస్థలిపురం సచివాలయనగర్‌లోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో పది రోజులపాటు నిర్వహించనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు బుధవారం రాత్రి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జ్యోతిప్రజ్వలన, విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, రుత్విగ్వరణం, పరిణి సమర్పణ, తిరువీధి ఉత్సవం, యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, అంకురారోపణము కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కే.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, గణపతి, జగదీశ్‌కుమార్, పాపారావు, సత్తయ్య, శ్రీధర్, శ్యామల, రామలక్ష్మి, సాంబశివరావు, సునీల్‌కుమార్‌గౌడ్, వెంకటేశ్వర్‌రావు, రమేష్‌బాబు, అశోక్‌కుమార్, జయసూర్య, అనూప్‌కుమార్ పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కారం

వనస్థలిపురం: వనస్థలిపురం డివిజన్ పరిధి ఆర్టీసీ కాలనీలో మురుగు సమస్య పరిష్కారానికి బీఆర్‌ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్ చర్యలు తీసుకున్నారు. గత మూడు రోజులుగా డ్రైనేజీలు నిండి మురుగు రోడ్లపై పారుతుందని కాలనీవాసులు రవికుమార్ దృష్టికి తీసుకురాగా బుధవారం ఆయన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి వివరించడంతో ఆయన ఆదేశాల మేరకు జలమండలి అధికారులు డ్రైనేజీలను శుభ్రపరిచి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముకుందరాజ్, పాపిరెడ్డి, సృజన్‌కుమార్, వెంకటేష్, అరుణ్‌కుమార్‌గౌడ్, క్రాంతి, ప్రవీణ్, ప్రకాష్, సురేష్, హాజీ, అనిల్‌కుమార్, భాస్కర్, చెన్నయ్య పాల్గొన్నారు.



రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు



మొద్దు లచ్చిరెడ్డిని సన్మానిస్తున్న కాలనీవాసులు

ఎల్‌బీనగర్: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలో రోడ్ల నిర్మాణాలకు రూ.3.45 కోట్లు మంజూరైనట్లు కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని శివారు కాలనీల్లోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. నిధులు మంజూరుకు ప్రత్యేక చొరవ చూపిన కార్పొరేటర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు, బాల్‌రెడ్డి, కూర్మారావు, చంద్రశేఖర్ రెడ్డి, బసవయ్య, నరసరాజు, హనుమంత్, గోపాల్ రెడ్డి, ఆంజనేయులు, రవికుమార్, సూర్యనారాయణ, హరీష్, శ్రీధర్ కుమార్, యాదయ్య, రవికుమార్, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి



మలక్‌పేట: మూసారంబాగ్ డివిజన్ పరిధి సంజీవయ్యనగర్, బాలదానమ్మ బస్తీ బీడీ టెంపుల్, మూసారంబాగ్, శాలివాహననగర్ ప్రాంతాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ తరుణ్ హాజరై పిల్లల పోషణ, పౌష్టికాహారం ఆరోగ్యం గురించి అవగాహన కల్పించారు. పాలు, గుడ్లు, ఆకుకూరలు, మాంసాహారం తీసుకోవాలని సూచించారు. టీచర్లు పద్మ, మంజుల, సబిత, మమత పాల్గొన్నారు.

28న విజయదశమి ఉత్సవం

చంచల్‌గూడ: డా. కేశవరావ్ బలిరామ్ హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకుని కుర్మగూడ డివిజన్ మాదన్నపేటలోని హనుమాన్ దేవాలయంలో ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఆర్‌ఎస్‌ఎస్ బస్తీ ప్రముఖ్ రాచూరి శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ నెల 28వ తేదీన సాయంత్రం 5 గంటలకు ఈ ఉత్సవం ప్రారంభం అవుతుందన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి



పుష్పగుచ్ఛం అందజేస్తున్న మస్రత్ సుల్తానా

చాదర్‌ఘాట్: పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అయిందని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మస్రత్ సుల్తానా అన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం ఆమె మహేష్‌కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి ఇరువురి ఆధ్వర్యంలో పార్టీని బలోపేతం చేసి మరో పదేళ్లు అధికారంలో ఉండటం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మైనారిరీలు కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నారని మహిళ మైనారిటీల ప్రచారానికి కో ఆర్డినేటర్‌గా నియమించారన్నారు.

నూతన డ్రైనేజీ పైపులైన్ వేయాలి



డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

నాగోలు: కాలనీ వాసులకు ఇబ్బందులు లేకుండా నూతన డ్రైనేజీ పైపులైన్ వేయాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ సూచించారు. కొత్తపేట డివిజన్‌లోని గురుమందిర్ వెనుక ప్రాంతంలో గత కొంతకాలంగా నిరంతరంగా డ్రైనేజీ పొంగడంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ బుధవారం ఆ ప్రాంతంలో పర్యటిస్తూ మాట్లాడారు. డ్రైనేజీ పైపులైన్ పాతది కావడంతో తరచూ ఇబ్బందులు తలెత్తుతున్నాయని 250 ఎంఎం పైపులైన్‌గా మార్చాలని ప్రతిపాదించగా త్వరలోనే పైపులైన్ మార్పు పనులు పూర్తి చేస్తామని వాటర్ వర్క్స్ ఏఈ స్రవంతి రెడ్డి హామీ ఇచ్చారు. కార్పొరేటర్ వెంట శివరామక్రిష్ణ, అంజన్ కుమార్, వాటర్ వర్క్స్ సూపర్‌వైజర్ దయాకర్, నాయకులు మహేష్ కుమార్, తోట మహేందర్ యాదవ్, శరణ్ ఉన్నారు.

ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి



ఓపెన్‌జిమ్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్

సైదాబాద్: ప్రతి ఒక్కరూ ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి సూచించారు. బుధవారం డివిజన్ పరిధిలోని సరస్వతీనగర్ కాలనీ పార్కులో రూ. 6.86 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్‌జిమ్‌ను కార్పొరేటర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉదయం సాయంత్రం వేళల్లో జాగింగ్ చేసే వారికి సౌకర్యంగా ఉండేలా ఓపెన్‌జిమ్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆయా కాలనీల్లో ఏర్పాటు చేస్తున్న ఓపెన్‌జిమ్‌లను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, చెన్నారెడ్డి, బుస్తా శ్రీనివాస్‌గుప్తా, శ్రీపతి శ్రీనివాస్, మధు, నర్సింహారెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

సామాజిక సేవలో భాగస్వాములవ్వాలి



మాట్లాడుతున్న చెన్నయ్య

మలక్‌పేట: సామాజిక సేవల్లో యువత భాగస్వాములవ్వాలని జీహెచ్‌ఎంసీ మలక్‌పేట సర్కిల్–6, డిప్యూటీ కమిషనర్ ఎంఐకే అలీ అన్నారు. అక్బర్‌బాగ్ డివిజన్‌లోని మలక్‌పేట ప్రభుత్వ బాలుర(ఓల్డ్) జూనియర్ కాలేజీలో బుధవారం నిర్వహించిన ఎన్‌ఎస్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవానికి, డీసీ, సరూర్‌నగర్ డిప్యూటీ కమిషనర్ భువనగిరి శ్రీనివాస్, మలక్‌పేట ఎస్సై తేజ్యానాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని, సమాజాభివృద్ధికి పాటు పడాలన్నారు. మొదటిసారి కాలేజీలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ప్రారంభించిన ప్రిన్సిపాల్ బి.చెన్నయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ రాఘవేంద్ర, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి



రాజీవ్‌చౌక్‌లో ధర్నా చేస్తున్న నిరుద్యోగులు

చైతన్యపురి: మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని బుధవారం దిల్‌సుఖ్‌నగర్ రాజీవ్‌చౌక్‌లోని మెట్రో స్టేషన్ వద్ద బీఈడీ అభ్యర్థుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నిరుద్యోగ జేఏసీ నాయకుడు భూక్యా కుమార్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ర్యాలీ నిర్వహించి ప్లకార్డులతో నినాదాలు చేస్తూ వందలాది మంది రోడ్డుపై బైఠాయించారు. 108 జీవోను రద్దు చేయాలని ప్రమోషన్ కోటాను 70 శాతం నుంచి 20 శాతానికి తగ్గించి స్కూల్ అసిస్టెంట్ పోస్టులు బీఈడీ అభ్యర్థులతో 80 శాతం డైరెక్ట్ రిక్రూట్ ద్వారా భర్తీ చేయాలన్నారు. నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి పది రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న శంకర్‌కు మద్దతుగా ఆందోళన కార్యక్రమం ప్రారంభించామన్నారు. సమాచారం అందుకున్న సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి ధర్నా చేస్తున్న వారికవారివకి నచ్చజెప్పి అక్కడి నుంచి పంపించేశారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవు



మాట్లాడుతున్న ఏసీపీ కృష్ణయ్య, వేదికపై మక్బూల్ జానీ

నాగోలు: ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎల్‌బీనగర్ ఏసీపీ కృష్ణయ్య హెచ్చరించారు. బండ్లగూడ పరిధిలోని శ్రేయాస్ ఇంజినీరింగ్ కాలేజీలో బుధవారం సీఐ మహ్మద్ మక్బూల్ జానీ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ర్యాగింగ్ నేరమని అలాంటి కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా వదలబోమన్నారు. కొత్తగా చేరిన విద్యార్థులతో స్నేహపూర్వక ఉంటూ చదువుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..పోలీసులు చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించడంలో ఉపయోగకరంగా ఉంటాయన్నారు.